# ఏపీలో 'ఆర్ఎస్‌బీఎల్' 'ఇ-కాయిన్స్'ట్రేడింగ్



హైదరాబాద్, ఆంధ్రప్రభ ప్రతినిధి: దేశంలోకెల్లా అతిపెద్ద బులియన్ ట్రేడింగ్ కంపెనీ రిద్ధిసిద్ధి బులియన్స్ లిమిటెడ్ (ఆర్ఎస్‌బీఎల్) శుక్రవారం రాష్ట్రంలో ఇ-కాయిన్స్ ట్రేడింగ్ ప్రారంభించింది. శుక్రవారం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీరాజ్ కొఠారీ లాంఛనంగా ఇ - కాయిన్స్ ట్రేడింగ్‌ను ప్రారంభిస్తూ బంగారానికి రాష్ట్రంలో ఉన్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తమకు మంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్లో పసిడి కొనుగోలు దారులను తప్పుదోవ పట్టించే చర్యలకు పరిష్కారంగానే 'ఇ - కాయిన్స్' ట్రేడింగ్ ప్రారంభించామని అన్నారు. కొనుగోలు ఒక గ్రామ్ నుంచి ప్రారంభం అవుతుందన్నారు. బీ2బీ విధానంలో స్పాట్ డెలివరీ ఉంటుందని చెప్పారు. క్లయింట్లు కంప్యూటర్లు, లాప్‌టాప్‌లు, టాబ్లెట్లు, మొబైల్స్ ద్వారా లావాదేవీలు కొనసాగించవచ్చునని చెప్పారు.